## 'నిరుద్యోగానికి మూలమైన పాలకుల విధానాలపై ఉద్యమిద్దాం'

# విద్యార్థి, యువజనుల రాష్ట్రసదస్సు పిలుపు

**గుంటూరు, 19-3-18:**

'నానాటికీ పెరుగుతోన్న నిరుద్యోగం; సామ్రాజ్యవాద దోపిడీ సంస్కృతి-విద్యార్థి యువజనుల కర్తవ్యాలు' అంశాలపై పిడిఎస్‌ఓ, ఎన్‌వైఎస్‌ల ఆధ్వర్యంలో 19-3-18న గుంటూరులోని ఎన్‌జిజివో కళ్యాణ మండపంలో రాష్ట్రస్థాయి సదస్సు జరిగింది.

ఎఎన్‌యు అసిస్టెంట్ ప్రొఫెసర్ డా॥జె.మధుబాబు మాట్లాడుతూ ఎలాంటి ఉపాధి భద్రతలేని కాంట్రాక్టు, ఓట్‌సోర్సింగ్ విధానాన్ని-వేతన బానిస విధానాన్ని ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయన్నారు.

ఏపిటిఎఫ్ మాజి కౌన్సిలర్ ఎం.వి.కృష్ణయ్య మాట్లాడుతూ రోజురోజుకూ దేశంలోని సర్వరంగాలూ సామ్రాజ్యవాదుల చేతుల్లోకి వెళుతున్న ఫలితంగా దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రరూపం దాల్చుతున్నదన్నారు. ఏపిటిఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పాండురంగవరప్రసాద్ మాట్లాడుతూ విద్యారంగాన్ని ఆధిపత్యశక్తుల అవసరాలు తీర్చేవిధంగా మలుస్తున్నారన్నారు.

ఎన్‌వైయస్, పిడిఎస్‌ఓ రాష్ట్ర నాయకులు కామ్రేడ్స్ లక్ష్మీరెడ్డి, నాగబసవయ్య, కె.వి.రమణ, ఏ.సురేష్‌లు అధ్యక్షవర్గంగా వ్యవహరించిన ఈ సదస్సులో స్త్రీవిముక్తి సంఘటన, ఎన్‌వైయస్, పిడిఎస్‌ఓల రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కా॥ఎం.లక్ష్మి, కా॥యస్‌కె.బాషా, కా॥బాజీసైదా వివిధ అంశాలపై ప్రసంగించారు.

సిరియాలో అమెరికా కూటమి సాగిస్తున్న నరమేధాన్ని ఖండిస్తూ; 'ప్రత్యేక హోదా' ఉద్యమంతో ప్రక్కదారి పట్టకుండా నిరుద్యోగ మూలాలపై పోరాడాలని పిలుపునిస్తూ; పట్టణాలు-గ్రామాల్లో తాగునీరు-మురుగునీటి వ్యవస్థలను మెరుగుపర్చాలని సదస్సు డిమాండ్ చేసింది. మార్చి 23న 'సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట దినం'గా పాటించాలని సదస్సు పిలుపు నిచ్చింది. సదస్సు అనంతరం పట్టణంలో విద్యార్థి యువజనుల ప్రదర్శన జరిగింది.

ooooo